తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
04 ఫిబ్రవరి 2024
సంపుటి: 01
సంచిక: 246
పేజీలు: 8
వెల రూ.5.00

Epaper: www.tharangalu.com
Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna



## తోడెళ్లందరూ ఏకమయ్యారు

- దుష్ట చతుష్టయాన్ని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలి
- పెత్తందారులు ఎవరిపై దాడి చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి
- ఏలూరు సిద్ధం బహిరంగ సభలో సీఎం జగన్

**తరంగాలు/అమరావతి :** ఏపీలో వైసీపీని, తనను ఓడించడానికి చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌తో పాటు తోడెళ్లందరూ ఏకమయ్యారని సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. దుష్ట చతుష్టయాన్ని ఓడించడానికి సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దెందులూరు లో శనివారం నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పెత్తందారులు ఎవరిపై దాడి చేస్తున్నారో ఆలోచించాలని సూచించారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి పైనే ప్రతిపక్షాలు దాడి చేస్తున్నాయని ఆరోపించారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు ప్రజలకు మేలేమి చేయలేదని విమర్శించారు. అవినీతి, వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా వైసీపీ పనిచేస్తుందని వెల్లడించారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు తేడాను గమనించాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నామని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2.13 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.

## అద్వానీకి భారతరత్న



**తరంగాలు/న్యూఢిల్లీ :** మాజీ ఉప ప్రధాని, బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ఉదయం ప్రముఖ సామాజిక మాధ్యమంలో వెల్లడించారు. అద్వానీకి భారత రత్న దక్కడం సంతోషంగా ఉందని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా దేశానికి అద్వానీ చేసిన సేవలను కొనియాడారు. అద్వానీ గొప్ప రాజనీతిజ్ఞుడని.. దేశాభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమైందని ప్రశంసించారు. ఈ మేరకు అత్యున్నత పురస్కారం దక్కినందుకు గానూ అద్వానీకి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపినట్లు మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## భూవివాదాలే తహసీల్దార్ హత్యకు కారణం

- హత్యకేసులో ముందడుగు : సీపీ రవిశంకర్



**తరంగాలు/అమరావతి:**ఏపీలోని విశాఖపట్నంలో తహసీల్దార్ రమణయ్య హత్య కేసులో పోలీసులు ముందడుగు వేశారు. ఈ మేరకు నిందితుడిని గుర్తించామని విశాఖ సీపీ రవిశంకర్ అయ్యన్నార్ మీడియాకు వెల్లడించారు. కేసును దర్యాప్తు చేసేందుకు, నిందితుడిని పట్టుకునేందుకు ఇద్దరు ఏసీపీలను మిగతాది 2లో

## అసెంబ్లీ సమావేశాలకు సిద్ధమువుతున్న టీడీపీ

**- ఎన్నికలకు సమయం దగ్గర పడుతూండటంతో మూడు రోజులు మాత్రమే సమావేశాలు.?**

**తరంగాలు/అమరావతి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఐదోవ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు కావడంతో పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను మాత్రమే సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు సర్వ అస్త్రాలతో సిద్దమువుతున్నారు. ఐదోవ తేదీ ఉదయం 10 గంటలకు ఉభయసభలనుద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరగనుంది. సమావేశాలు ఎన్ని రోజులు జరపాలనే దానిపై లో నిర్ణయం తీసుకోనున్నారు. సభలో చర్చించాల్సిన అంశాలపై కూడా ఈ భేటీలో నిర్ణయిస్తారు. అయితే ఎన్నికలకు సమయం దగ్గర పడుతూ ఉండటంతో సమావేశాలు మూడు రోజులు మాత్రమే జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ కూడా అవసరం లేదని, ఈనేపథ్యంలోనే ఒకే రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడం, అదే రోజు ఆమోదించడం చేసే ఆలోచనలో వైఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. మొదటి రోజు గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు సమాచారం. ఫిబ్రవరి ఆరోవ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. అదే రోజు లేదా ఏడోవ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టేలా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిసింది. అయితే, ఖచ్చితంగా ఎన్ని రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగేది బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. అసెంబ్లీ మిగతాది 2లో

## గాలికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాలిలోనే కలిసిపోతుంది

- ఇలా అవుతుందని కలలో కూడా ఊహించలేదు..
- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యాఖ్యలు

02లో..



## ప్రభుత్వ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీ



**తరంగాలు/హైదరాబాద్:** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్ అలీ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ

- రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి : మంత్రి సీతక్క

04లో..





06లో..

## నగరాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం

- వరంగల్ మహానగర సర్వతోముఖాభివృద్దే ధ్యేయం
- రాష్ట్ర అటవి,దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

## భూవివాదాలే తహసీల్దార్ హత్యకు కారణం

- మొదటి పేజి తరువాయి

నియమించామని పేర్కొన్నారు. నిందితుడు ఎయిర్‌పోర్టు వైపు వెళ్లినట్లు గుర్తించామని, బహుశా విమానం కూడా ఎక్కినట్లు తెలిసిందని వివరించారు. నిందితుడి కోసం అన్ని ప్రాంతాల్లో గాలిస్తున్నామని సీపీ తెలిపారు. త్వరలో నిందితుడని పట్టుకుంటామని, రియల్ ఎస్టేట్, భూవివాదాలే హత్యకు కారణం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రోజే ఆయన ఇంట్లోనే దుండగులు చంపేశారు. చినగదిలి రూరల్ తహసీల్దార్‌గా ఉన్న సనపల రమణయ్య ఎన్నికల నేపథ్యంలో ఇటీవల విజయనగరం జిల్లాలోని బంటుపల్లికి బదిలీ అయ్యారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఆయన కొమ్మాదిలోని తన ఇంటికి చేరుకున్నారు. రాత్రి 10.15 గంటల సమయంలో ఫోన్ రావడంతో కిందకు వచ్చి అపార్ట్‌మెంట్ గేట్ వద్ద ఓ వ్యక్తిని కలిసినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో నమోదైంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో దుండగుడు తనతో తెచ్చుకున్న ఇనుపరాడ్‌తో రమణయ్య తలపై దాడిచేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున ఆయన మృతి చెందారు.

## అసెంబ్లీ సమావేశాలకు సిద్ధమువుతున్న టీడీపీ

- మొదటి పేజి తరువాయి

సమావేశాల కోసం తెలుగుదేశం పార్టీ సిద్ధం అవుతుంది.

**- టీడీపీ శాసనసభాపక్ష సమావేశం**

అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానుండటంతో ఆదివారం తెలుగుదేశం శాసనసభా పక్షం సమావేశం కావాలని భావిస్తోంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే పార్టీ శాసనసభా పక్ష సమావేశానికి ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అసెంబ్లీలో లెవనెత్తాల్సిన అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. ఇప్పటికే వైసీపీ నుంచి తెలుగుదేశం, అటు నుంచి ఈ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలు విషయంలో అనర్హత వేటు వేసే అంశం కీలక దశకు చేరుకుంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు స్పీకర్ ని వ్యక్తిగతంగా కలిసి వివరణ కూడా ఇచ్చారు. అటు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదం చర్చనీయాంశంగా మారింది. రాజకీయ కారణాలతోనే స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తుంది. స్పీకర్ తీరును సభలో ప్రస్తావించాలని ఇప్పటికే పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. ప్రజా సమస్యలు, ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని అంశాల్ని సభలో ప్రస్తావించాలని టీడీపీ నిర్ణయించింది..ఇక, రాజ్యసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థి ని బరిలోకి దింపడంపైనా ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ ఎన్నికలకు ముందు జరుగుతున్న సమావేశాలు కావడంతో అసెంబ్లీ సమావేశాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

## రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి

- **పినపాక ఉద్యమకారులు సంఘం నాయకులు గద్దల వెంకటేశ్వర్లు**



**పినపాక/తరంగాలు:** తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు లెక్కచేయకుండా పనిచేసి, తెలంగాణ రావడానికి ఉద్యమించిన ఉద్యమకారులను మరవకుండా రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని పినపాక ఉద్యమకారుల సంఘం నాయకుడు గద్దల వెంకటేశ్వర్లు కోరారు. ఎన్నో ఏళ్ల నుండి తెలంగాణ కోసం కష్టపడి పనిచేసిన ఉత్తమ కారణం మరిచి ఏ ప్రభుత్వాలు ఉద్యమకారులను గుర్తించలేదని ఈ ప్రభుత్వ అయినా ఉద్యమకారులను గుర్తించి పార్లమెంటరీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని పినపాక మండల ఉద్యమకారుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ప్రధానంగా ఇల్లందు కొత్తగూడెం భద్రాచలం పినపాక నియోజకవర్గం ప్రజలకు సేవలందించిన తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ శంకర్ నాయక్ మహబూబాద్ పార్లమెంటరీ టికెట్ కేటాయించాలని కోరారు. అనేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని ప్రజలను తమ సొంత ఖర్చులతో మెడికల్ క్యాంపులు నిర్వహించి అరుదైన శాస్త్ర చికిత్సలు అందించిన ఆదుకున్న వైద్యుడు శంకర్ నాయక్ కు టికెట్ కేటాయించాలి అన్నారు

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క భాస్కర్



**తరంగాలు సంగెం:** ముఖ్యమంత్రి సలహాదారులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులో గచ్చిబౌలి రోలింగ్ హిల్స్లో తన నివాసంలో మరియదాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క భాస్కర్. భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తూ రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి వేం నరేందర్ రెడ్డి అన్నకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులుగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అన్నారు

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి...

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**



**తరంగాలు/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉమ్మడి జిల్లాల శాసనమండలికి జరుగనున్న ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కు నమోదుకు నవంబర్ 2020 వరకు డిగ్రీ లేదా ఏదేని తత్సమాన విద్యార్హతలలో పట్టభద్రులైన వారు అర్హులని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 22,510 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారని చెప్పారు. . ఓటుహక్కు నమోదుకు ఫారం 18 ద్వారా అన్ని తహసీల్దార్ కార్యాలయాలతో పాటు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయాల్లో దరఖాస్తులు అంద చేయాలని చెప్పారు. https://ceotserms2. telangana. in/MLC/form18.aspx వెబ్సైట్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఓటు హక్కు నమోదుకు ఫిబ్రవరి 6, 2024 వరకు మాత్రమే అవకాశం ఉందని, ఇంకనూ నమోదు కానీ వారు తక్షణమే నమోదు కావాలని చెప్పారు. మూడు రోజులు మాత్రమే సమయం ఉన్నదని పట్ట భద్రుల ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఫిబ్రవరి 24 న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తామని, ఓటరు ముసాయిదా జాభితా పరిశీలన చేసుకుని అభ్యంతరాలు తెలియచేయడానికి ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతారాలు పరిష్కారం తదుపరి తుది ఓటరు జాభితా 04.04.2024 ప్రకటిస్తామని చెప్పారు. నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు నమోదుకు అర్హులని చెప్పారు. ఓటరు నమోదుకు దరఖాస్తు చేయు అభ్యర్థులు జిరాక్స్ పత్రాలపై డిజిగ్నేటెడ్ అధికారి లేదా గెజిటెడ్ అధికారులచే అటెస్టేషన్ చేపించాలని చెప్పారు. నమోదు ఫారంతో పాటు ఎన్నికల గుర్తింపు కార్డు, ఆధార్, డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులు జత చేయాలని చెప్పారు. గతంలో ఓటు హక్కు ఉన్న పట్టబద్రులు తిరిగి ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేయాలని చెప్పారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చే బూతు స్థాయి అధికారులకు ఒరిజనల్స్ చూపించాలని తెలిపారు.

# రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- **ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటల సందర్శన...**






**తరంగాలు/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, చుంచుపల్లి, చంద్రుగొండ, సుజాతనగర్, జూలూరు పాడు, అన్నపురెడ్డిపల్లి తదితర మండలాల్లో కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలతో ఉద్యాన అధికారులు మామిడి తోటలను సందర్శించి, పరిశీలించి ప్రస్తుతం చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు రైతులకు తెలియజేసినారు. రైతులు సూక్ష్మ పోషకాలు వాడాలని తెలిపినారు. తామర పురుగుల నివారణకు ఫిప్రోనీల్ 2 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, అలాగే బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 2గ్రా. కలిపి పిచికారి చేయాలని తెలిపినారు.రైతులు పండు ఈగ నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపినారు.రైతులు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, కార్బయిడ్ రహితంగా మాగించుట లాంటి మేలైన పద్దతులతో పాటు కోత అనంతర చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, కృషి విజ్ఞాన కేంద్రం డా.వి.లక్ష్మీనారాయణమ్మ హెడ్, కీటక శాస్త్రవేత్త,డా.ఎస్.నవీన్, శాస్త్రవేత్త, డా.ఆర్.శ్రీనివాస్, శాస్త్రవేత్త ,డా.బి.శివ తదితరులు పాల్గొన్నారు.

# బిటిపిఎస్ సీఈ బిచ్చన్నకి సమ్మె నోటీస్ అందజేసిన సిఐటియు నాయకులు

- **సిఐటియు మణుగూరు నాయకులు సత్ర పల్లి సాంబశివరావు**



**పినపాక/తరంగాలు:** భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన బిటిపిఎస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా జరిగాయి. 16వ తారీకు సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో సి ఈ బిచ్చన్న కి పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్ర పల్లిసాంబశివరావు మాట్లాడుతూ దేశ దేశవ్యాప్తంగా 16 వ తారీకు జరగబోయే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కంపెనీలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులను రోజువారి కూలీలకు రక్షణ భద్రత కల్పించాలని కూలీలను కాంట్రాక్టు పర్మిట్ చేయాలని కనీస వేతన జీవో చట్టాన్ని అమలు చేయాలని నెలకు 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా 2024 ఫిబ్రవరి 16న అఖిలభారత స్థాయిలో భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయి. ఈ జాతీయ సమ్మెతో పాటు పార్సివక్క విధానం చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ వన్ ను అనుసరించి బాలరాజు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు సిఐటియు నాయకులు. దడిగల సత్యనారాయణ. కృష్ణ. రవి. రమణ. సతీష్. మరి కొంతమంది పాల్గొన్నారు.

# బియస్పి డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బందెల కిరణ్ కుమార్ నియకమం



**తరంగాలు న్యూస్ డోర్నకల్ :** బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా డోర్నకల్ మండలం తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన బందెల కిరణ్ కుమార్ ని నియమిస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు బషీపంగు మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బందెల కిరణ్ కుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నా నియామకానికి సహకరించిన జిల్లా,ఇన్చార్జి ఎల్.విజయ్ కాంత్,జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి ఉపేందర్ మరియు జిల్లా,అసెంబ్లీ కమిటీ నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ,డోర్నకల్ నియోజక వర్గంలో బిఎస్పి పార్టీ బలోపేతం చేయడం కోసం పూలే,అంబేద్కర్ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తూ,మాన్యవర్ కాన్షీరామ్ పని విధానాన్ని కొనసాగిస్తూ,బెహన్ కుమారి మాయావతి,డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం పనిచేస్తానని తెలియజేశారు.

## గాలికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాలిలోనే కలిసిపోతుంది

**తరంగాలు/ కరీంనగర్,** తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోతుందని కలలో కూడా ఊహించలేదని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గాలికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాలిలోనే కలిసిపోతుందని వ్యాఖ్యలు చేశారు. పద్దెనిమిదేళ్ళ పాటు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. తాగునీరు, సాగునీరు అందించి, దేశానికి అన్నం పెట్టే రైతన్నను తయారు చేసిన నాయకుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. 56 ఏళ్ళ పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశ ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్లు కూడా వచ్చే అవకాశం లేదని ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు.

## అద్వానీకి అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్



**తరంగాలు/ అమరావతి:** 'భారతరత్న' అవార్డుకు ఎంపికైన ఎల్‌కే అద్వానీ కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. భారత రాజకీయాల్లో అద్వానీ తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారని కొనియాడారు. శనివారం నాడు ఎక్స్(ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నతమైన 'భారతరత్న' పురస్కారానికి అద్వానీని ఎంపిక చేయడం సంతోషదాయకమని తెలిపారు. సుదీర్ఘమైన ప్రజాజీవిత అనుభవం కలిగిన అద్వానీకి తన తరఫున, జనసేన పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అద్వానీ పేరు వినగానే ఎవరికైనా రథయాత్ర గుర్తుకు వస్తుందని అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం చేపట్టిన రథయాత్ర భారత రాజకీయ, పాలన వ్యవస్థల్లో కీలక మలుపును తీసుకువచ్చిందని గుర్తుచేశారు. అయోధ్యలో శ్రీరాముని ఆలయం నిర్మితమైన వేళ అద్వానీని భారతరత్న పురస్కారానికి ఎంపిక చేయడం ఆనందదామకమని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకీ, కేంద్ర ప్రభుత్వానికీ పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు.

## మండలంలో మాజీ మంత్రి సుడిగాలి పర్యటన



**పినపాక/తరంగాలు:** పినపాక మండలంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆకస్మికంగా పర్యటించారు. శనివారం ఈ బయ్యారం సబ్ స్టేషన్ లో సబ్స్టేషన్ ఏఈ కావ్య, సబ్ ఇంజనీర్ వీరారెడ్డిని అడిగి విద్యుత్ రైతులకు ఎన్ని గంటలు అందిస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో అందించిన విధంగా అందుతుందా లేదా అని సిబ్బందిని అడిగారు. రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తున్నామని ఏఈ కావ్య తెలియజేశారు. విద్య శాఖ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రైతులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావుకు విద్యుత్ శాఖ సిబ్బంది తెలియజేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే వెళ్లి పరిష్కరిస్తున్నామని తెలియజేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. లాక్ బుక్కులు పరిశీలించారు. విద్యుత్ శాఖ ఏఈ కావ్య పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నేరగాళ్లపై ఉక్కు పాదం మోపాలి

- ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న చట్టసభలు
- న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్లు నేరగాళ్లపై నిఘా వేయాలి
- చట్టసభల్లోకి రాకుండా అడ్డుకోవడమే ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కీలక అంశం
- రాజకీయ పార్టీలు నేరస్తులను పక్కనపెట్టి నిజాయితీకి పట్టం కట్టాలి
- సామాజిక, రాజకీయ విశ్లేషణ :

**వడ్డేపల్లి మల్లేశం**

డెస్క్:ప్రజల హక్కులను కాపాడి ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని పొందడం రాజకీయ పార్టీల యొక్క కనీస బాధ్యత. ఆ క్రమంలో ఓటర్లను ప్రభావితం చేసే విషయంలో నేరమయ రాజకీయాలకు పూనుకుంటూ ప్రజలను బలి పశువులను చేస్తున్న కారణంగా ఆధునిక కాలంలో ప్రజాస్వామ్యం నిరంతరం అపహాస్యం అవుతున్నది. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, మానవ హక్కుల కమిషన్ వంటి బాధ్యతాయుత రాజ్యాంగబద్ధ సంస్థలు రాజకీయ పార్టీల అవినీతి అభ్యర్థుల నేరచరిత్రపై ఉక్కు పాదం మోపి నిజాయితీపరులకు మాత్రమే రాజకీయాల్లోకి అవకాశం ఇవ్వగలిగితే తప్ప భారత రాజ్యాంగం స్వార్థ రాజకీయాలను అదుపు చేయలేని దుస్థితి దాపరించినది. పోటీలోఉన్న అభ్యర్థులు ఎవరినో ఒకరిని ఎంపిక చేసుకోవడం తప్ప ఓటరులకు ప్రత్యామ్నాయం లేని దయనీయ స్థితి దాపురించినది. చట్టాలను ఉల్లంఘించే వారికీ, అవినీతికి పట్టం కట్టే వారికీ, రాజకీయాలను నేరపూరితంగా చేసేవారికి ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లోకి అడుగుపెట్టే అవకాశం కల్పించకూడదు. నేరస్తులైన వాళ్లు చట్టసభల ప్రతినిధులుగా ప్రజల తలరాతను జీవన విధానాన్ని నిర్దేశిస్తున్నారంటే ప్రజాస్వామ్య గమనం ఎటువైపో అర్థమవుతున్నది.

**- నేరమయ గణాంకాలు సంస్థల ఆదేశాలు సూచనలు**

ప్రజాస్వామ్య సంస్కరణల కమిటీ గత సంవత్సరం 763 మంది రాజ్యసభ లోక్సభ ఎంపీల ఎన్నికల ప్రమాణ పత్రాలను పరిశీలించగా 306 మంది అంటే 40 శాతం సభ్యులపై క్రిమినల్ కేసులు పెండింగ్లో ఉన్నట్లు తేలింది. అందులో 194 మంది పైన హేయమైన నేరాభియోగాలు ఉన్నట్లు తెలుస్తున్నది. 2019 ఎన్నికల తర్వాత లోక్సభలో 83 శాతం మంది సభ్యులకు నే రచరిత్ర ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తే 2004లో 128 మంది నేరస్తులు లోక్సభ సభ్యులైనట్లు,2019ఎన్నికల్లో అదేవిధంగా దేశవ్యాప్తంగా 4 వేలకు పైబడిన శాసనసభ్యుల చరిత్ర నేరాల మురికి కూపంతో నిండినట్లు అర్థమవుతుంది. హత్యలు, అత్యాచారాలు, అపహరణలు, అవినీతి బాగోతాల కేసులు, భూ కబ్జాలు ,అక్రమార్జన వంటి బలమైన కేసులను మోస్తున్న వారే కావడం అంతులేని విషాదగాత. అలాంటి వాళు ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా చట్టసభల్లో ఆసీనులవుతున్నారంటే ఆ సభలు అందించే ప్రజాస్వామ్యం ఎంత అరాచకంగా ఉంటుందో




సామాన్యులకు రక్షణ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

2023 నవంబర్ డిసెంబర్ మాసాలలో జరిగిన తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్,ఛత్తీస్గఢ్, మిజోరాం శాసనసభ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తిచేసేందుకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉన్నట్టు ప్రకటించి ఎన్నికల బరిలో దిగేవారు తమ నేర చరిత్రను పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలకు తెలియజేసి ప్రజల సమక్షంలో అంగీకరించాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ చేసిన హెచ్చరికను సభ్యులు పాటించినట్లు అనిపించలేదు. నేరస్తులు, నేరం ఆరోపించబడిన వారిని చట్టసభల్లో సభ్యులుగా రాజకీయ పార్టీలు ఎంపిక చేస్తున్న సందర్భంలో వారి ఎంపికకు గల కారణాలను రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వెల్లడించాలని కూడా ఎన్నికల సంఘం చేసిన ఏ సూచన కూడా పార్టీలు అమలు చేయలేదు.

1992- 96 మధ్యన ఎన్నికల ప్రధాన కమిషనర్ గా ఉన్న టీ .ఎన్. శేషన్ అందుబాటులో ఉన్న అధికారాలను ఉపయోగించి రాజకీయ నేరాలను, ఎన్నికల్లో ఆ డంబరాలు అక్రమాలను కట్టడి చేసిన విషయం మనందరికీ తెలుసు. ఇటీవల ఎన్నికల సంఘం అనేక ప్రజాస్వామ్య సంస్థలు కూడా చట్టసభల్లో నైతిక విలువలు పెంపొందించడానికి సమర్థులు నీతివంతులైన సభ్యులను పాలకులుగా నియమించడానికి సంబంధించి తగు చట్టాలను తయారు చేయవలసిందిగా పార్లమెంటును ప్రభుత్వాన్ని కోరిన విషయం కూడా తెలుసు. పార్లమెంటు ప్రధానమైన అంశాలపై చర్చ లేకుండా, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా, కీలకమైన అంశాలను కూడా మొక్కుబడిగా ఆమోదించి చట్టాలు చేసిన సందర్భంలో సర్వోన్నత న్యాయస్థానం పార్లమెంటును, ప్రధానిని, ప్రభుత్వాన్ని అనేక సందర్భాల్లో తప్పు పట్టిన విషయం కూడా మనందరికీ తెలుసు. కంచే చేను మేసినట్లు పార్లమెంటు, ప్రధానమంత్రి, మంత్రివర్గం ఏ సూచనలను పాటించకపోవడంతో పాటు సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరికలను ఖాతరు చేయకపోవడం వలన కూడా చట్టసభలు నేరస్తులతో నిండిపోవడం అనివార్య మైనది.

**- ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న చట్టసభలు**

అవినీతిపరులైన సభ్యుల కారణంగా చట్టసభల గౌరవ ప్రతిష్టలు మంట గలవడంతో ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది. ఆ కారణంగా అరాచకత్వానికి , నిరంకుశత్వానికి చట్టసభలు వేదికగా మారి నే రమయ రాజకీయాల నేపథ్యంలోంచి ఎదిగిన నాయకులు అధికార భోగాలను అనుభవించడంతోపాటు ప్రజలను బానిసలు యాచకులుగా భావించి అధికారం శాశ్వతం అని శాసించే స్థాయికి రావడం శోచనీయం. నేరాలు అభియోగాలు శిక్షలు పడిన వారు కొందరైతే చట్టానికి అతీతంగా వ్యవహరిస్తు చట్టం నుండి తప్పించుకుంటున్నవా రు మరికొందరు. ఈ రెండు వర్గాల వారు కూడా ప్రభుత్వ అండదండలతో చట్టానికి అతీతంగా ప్రజాకంటకులుగా మారుతున్న వారే. చట్టము, న్యాయము, రాజకీయ పార్టీలు, ప్రజాఒ త్తిడి శక్తులు ఏమైతేనేమి నేరచరితులను చట్టసభలకు అనర్హులుగా ప్రకటించాలి. రాజకీయాల్లోకి రాకుండా శాశ్వతంగా శిక్షించాలి. నేరగ్రస్త రాజకీయాలతో పాటు ఎన్నికలను ఓటర్లను బలి పశువులుగా మారుస్తున్న రాజకీయ పార్టీల ధనస్వామ్య సంస్కృతి పైన ఎన్నికల కమిషన్ ఉక్కు పాదం మోపకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. డబ్బులతో ఓ ట్లను కొనుగోలు చేయడంలో పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ సంస్థలు ఈ అపరాధా నికి పూనుకోవడం నల్లధనం ముసుగులో దండుకుంటున్న ఓట్లు ప్రజలకు సక్రమ పాలన అందించకపోగా అనేక రెట్లు తిరిగి డబ్బును సంపాదించడానికి నేటి రాజకీయాలు వేదిక కావడం




మరింత సిగ్గుచేటు. దేశ భవిష్యత్తు, ప్రజా ప్రయోజనాలు, సామాన్య ప్రజలకు అందవలసిన హక్కులు, మానవాభివృద్ధి పైన రాజకీయ పక్షాలకు ఏమాత్రం నిబద్ధత గౌరవం ఉంటే నల్లధనాన్ని నిరోధించి మద్యం ఇతర అవినీతి మార్గాలను మూసివేసి నిజాయితీ రాజకీయాలకు చేతులు కలిపి ప్రజలకు పూర్తి భరోసా ఇవ్వగలగాలి అక్షరాస్యత, విలువలు, సంస్కారంతో సంబంధం లేకుండా సంపన్నులు పెట్టుబడిదారులు మాత్రమే ప్రజా ప్రతినిధులు కాగలిగే అదమ సంస్కృతికి చరమగీతం పాడి సామాన్యులు కూడా ఈ దేశాన్ని ఏలగలిగే సాహసవంతులను తయారు చేసే క్రమంలో విలువలకు ప్రాధాన్యత ఇవ్వడమే మన ముందున్నటువంటి ఏకైక ప్రత్యామ్నాయం.

లంచాలు, మద్యం, అనుచిత విధానాలు, తాయిలాలు, ఉచితా ల మాయలో జనాన్ని ప్రభావితం చేసే కుటిల రాజకీయాలకు ఈ దేశం బలి కాకూడదు. అలాంటి కార్యకర్తలు నేతలపైన అభియోగాలు రుజువైన సమక్షంలో అనర్హత వేటు ప్రకటించి కోట్ల రూపాయలజరిమానా విధించాలి. ఎన్నికల కమిషన్ ఇందుకు చేసినటువంటి ప్రతిపాదనను సా కారం చేయాలంటే ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరించడానికి పార్లమెంటు, మంత్రివర్గం, దేశాధినేత రాష్ట్రపతి చొరవ కూడా కీలకమైనది. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు, ప్రకటించిన మేనిఫెస్టోలు, సందర్భోచితంగా చేసే ప్రకటనలకు రాజ్యాంగబద్ధతను కల్పించి అమలుచేయనీ నాడు న్యాయస్థానం ద్వారా సాధించుకునే చట్టబద్ధతను తీసుకురావాలి . ఇచ్చిన హామీలను ఎంత కాలంలో ఎలా నెరవేరుస్తారో చెప్పాలని ఎన్నికల సంఘం గతంలో అనేకసార్లు రాజకీయ పార్టీలకు చేసిన హెచ్చరిక ఏనాడు కూడా రాజకీయ పార్టీలను కదిలించలేకపోవడం విషాదకరం. తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అనుత్పాదక రంగాలలో ఖర్చు చేసి చేసిన కోటాను కోట్ల రూపాల అప్పును కూడా ఆ ప్రభుత్వమే తీర్చే విధంగా చట్టం చేస్తే రాబోయే ప్రభుత్వాలపైన తెలంగాణలో మాదిరిగా పెనుబారం పడే అవకాశం ఉండదు. హామీలు ఇచ్చి అమలు చేయలేకపోయినా, ఒప్పుకున్న వాగ్దానాలను సకాలంలో నెరవేర్చకపోయినా చెల్లుతుంది అనుకునే మూర?పు ఆలోచన నుండి రాజకీయ పార్టీలు బయటపడి నైతిక బాధ్యత వహించి గద్దె దిగిపోయే గడియలు రావాలి చట్టం, న్యాయం, ప్రజా ఒత్తిడి, రాజ్యాంగబద్ధ సంస్థల చొ రవతో ప్రజలను నమ్మించి గొంతు కోసి వంచనకు గురి చేస్తున్న రాజకీయాలకు అడ్డుకట్ట వేయడానికి ఆస్కారం ఉన్నది. అప్పుడు మాత్రమే అంబేద్కర్ రాజ్యాంగం ఆశించిన ప్రజాస్వామ్యం కనీసం గానైనా మనుగడలో కొనసాగుతుంది. “పాలకులు విస్మరించినా, నిరంకుశత్వం నిండా ప్రజలను ముంచినా, సామాన్య ప్రజల హక్కులను హరించినా, ఎన్నికల సంఘం న్యాయ వ్యవస్థ నిస్సహాయత కు గురైనా అనివార్యమైన పరిస్థితులలో ఉన్న పాలనా వ్యవస్థను చి దిమివేసి ప్రత్యామ్నాయ రాజకీయ యంత్రాంగాన్ని రూపొందించుకుంటారు” అని అంబేద్కర్ చేసిన హెచ్చరిక ఏనాటికైనా నిజం కావచ్చునేమో! అప్పుడు బాధ్యత వహించవలసింది రాజ్యాంగము రాజ్యాంగ నిర్మాతలు కాదు. పాలకవర్గాలు, నైతికత లేని రాజకీయ పార్టీలు, బాధ్యతారాహిత్యంలో మునిగి తేలిన చట్టసభలు, ప్రభుత్వాలు అని గుర్తిస్తే మంచిది. ఐదేళ్లకు మించి శిక్ష పడే కేసులలో నేరాభియోగాలు నమోదు చేసే దశలోనే నాయకుల పైన అనర్హత వేటు పడాలని లా కమిషన్ గతంలో చేసిన సూచన తప్పనిసరిగా అమలులోకి వచ్చే విధంగా కృషి చేస్తే నేరగ్రస్త రాజకీయాలకు కొంతవరకు ముగింపు పలకవచ్చు.

---

## వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు



**- వాహనాలు తనిఖీ చేస్తున్న ఏడూళ్ళ బయ్యారం ఎస్సై**

**పినపాక/తరంగాలు:** వాహనాల తనిఖీలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల సరిహద్దు ప్రాంతం గోవిందాపురం గ్రామంలో ఏడూళ్ళ బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య వాహనాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహన నియమావళిని పాటించాలని అన్నారు. వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు తీసుకోబడ తాయని తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా హెల్మెట్ ను ధరించాలని తెలిపారు. వాహనానికి, వాహనానికి మధ్య దూరం పాటిస్తూ గమ్యస్థానాలకు చేరాలని తెలిపారు.

## విద్యార్థులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య

**తరంగాలు / కామారెడ్డి:** విద్యార్థులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అని కామారెడ్డి ఏబీవీపీ సంఘ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో సెకండ్ బ్రాంచ్ పాఠశాల పై ఏబీవీపీపై దాడి చేశారని చెప్పారు. ( 8, 9, 10 ) పదవ తరగతిలను సీజ్ చేసిన ఎంఈఓ ఎల్లయ్య , శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ( 8, 9, 10 ) తరగతి లకు ఎలాంటి పర్మిషన్ లేకుండానే వేలకు వేలు ఫీజులను విద్యార్థుల నుండి వసూలు చేస్తుంది మండిపడ్డా రు. ఈ విషయంపై ఏబీవీపీ సంఘ సభ్యులు వెంటనే వెళ్లి ప్రిన్సిపాల్ తో మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ తాను మాట్లాడకుండా అక్కడ నుండి స్టాఫ్ వారిని పిలపించి ఘర్షణలకు దిగారని అన్నారు. దీంతో వెంటనే విద్యార్థులను ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులను ఇంటికి పంపీయాడం జరిగిందన్నారు. ఎం ఈ ఓ , డీఈఓ లకు ఫిర్యాదు చేయడం జరిగిందిన్నారు. జిల్లా సంబంధీత అధికా రులు వెంటనే స్పందించి, ఎంఈఓ ఎల్లయ్య సార్ ని పంపించడం జరిగిందన్నారు. పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ పర్మిషన్ కింద పదవ తరగతి నడిపించడానికి పర్మిషన్ ఇస్తూ 8,9 తరగతులను వేరే పాఠశాలకు అలాట్ చేస్తూ సోమవారం రోజు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా పాఠశాలకు




సంబంధించి ఎనిమిది తొమ్మిది తరగతులను ఎంఈఓ ఎల్లయ్య సార్ సీజ్ చేయడం జరిగింద న్నారు. ఇట్టి విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ఇలాంటి కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులు చదివిస్తూ మోసపోవద్దని ఏబీవీపీ తెలియజేస్తుందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులారా గమనించండి వేలకు వేలు కార్పొరేట్ పాఠశాల ఫీజులు కడుతూ మీ పిల్లల భవిష్యత్తు పాడు చేయవద్దని విద్యార్థులకు తెలివైన మార్గంలో నడిపించే విధంగా తల్లిదండ్రు లు ప్రోత్సహించాలని కోరుతుందని అన్నారు ఇలాంటి కార్పొరేట్ పాఠశాలలు కేవలం ర్యాంకుల కోసమే విద్యార్థుల ప్రాణాలు తీయడానికి ఆలోచించవని కార్పొరేట్ విద్య సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి పాఠశాలలకు మీ పిల్లలను పంపించవద్దని ఏబీవీపీ విజ్ఞప్తి చేస్తుందని అన్నా రు. కార్పొరేట్ పాఠశాలకు ఏబీవీపీ హెచ్చరిస్తూ , మరోసారి ఇలాంటి మీన వేశాలు అయితే భౌతిక దాడులు ఇంకా తీవ్రంగా ఉంటాయ ని హెచ్చరించ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రోహిత్, సంజయ్, అల్తాఫ్, రాకేష్, భరత్, లిఖిత్, వెంకటేష్ శివ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజారాం పేట సొసైటీ డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్‌లోకి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో చేరిక



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో:** నేలకొండపల్లి మండలం రాజారాంపేట సొసైటీకి చెందిన డైరెక్టర్లు ముగ్గురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో శనివారం హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈవూరి శ్రీనివాస రెడ్డి, కనమర్లపూడి రాము, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సాంబయ్య చేసిన సేవలు మరువలేనివి



**తరంగాలు/కేసముద్రం/:** శనివారం కేసముద్రం మండలంలోని బెరువాడ గ్రామ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్యను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వారు పాఠశాలలో చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ అయిన తర్వాత పాఠశాల పై ప్రత్యేకంగా నిధులు కేటాయించి గ్రౌండ్ లెవెల్ మరియు కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో పనులు చేపట్టి పూర్తి చేసినారు. వారు పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ విధంగా సహకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. కృష్ణ ఎం.రాజు బి.శ్రీనివాస్ బి.వెంకన్న జి.శ్రీలత బి.శోభ ఎం.సంధ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిత్వం కోసం రాయల నాగేశ్వరరావు దరఖాస్తు

- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి దరఖాస్తు చేసిన రాయల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో:** టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఖమ్మం పార్లమెంటు అభ్యర్థుల కోసం హైదరాబాద్ లో దరఖాస్తు చేశారు.కాంగ్రెస్ కార్యకర్తలు,తన అభిమానులతో కలిసి వెళ్ళిన ఆయన 50 వేల దరఖాస్తు ఫీజు చెల్లించి అప్లికేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మెజార్టీ సీట్లు వస్తాయన్నరు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారని పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని ఆయన తెలిపారు.

## కేసముద్రం మండలంలో 2024 నోపా క్యాలండర్ ఆవిష్కరణ



**తరంగాలు/కేసముద్రం/:** కేసముద్రం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యక్రమంలో భాగంగా 2024 నొప క్యాలెండర్ మండల అధ్యక్షులు లింగాల నేతాజీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, నోపా కోశాధికారి జంపాల యాకయ్య, ఉపాధ్యక్షు జంపాల విక్రం ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయి బ్రాహ్మణ సోదరులు కేసముద్రం పట్టణ అధ్యక్షులు జంపాల రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మడిపల్లి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులు నాగవల్లి లక్ష్మీనారాయణ, లింగాల నరసయ్య,లింగాల సుధాకర్, మడిపల్లి నాగేష్, మరియు నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ

- రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి...
- మంత్రి సీతక్క...






**తరంగాలు/ఖమ్మం/కొత్తగూడెం ప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి ప్రత్యేక అధికారుల పాలన ద్వారా అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తో కలిసి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో గ్రామపంచాయతీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగా ప్రత్యేక అధికారుల పాలన ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పారిశుధ్య కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.

రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయితీరాజ్ చట్టం, గ్రామ పంచాయి విధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వేనిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మర్మత్తు పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రాతిపాదనలు రూపొందించి జల్ జీవన్ మిషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు.

నూతన కలెక్టరేట్ స్ఫూర్తి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 2వ తేదీ నుండి ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులను సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేసే విధంగా ప్రత్యేక అధికారులకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేసే విధంగా గ్రామీణ మంచినీటి సరఫరా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, వైకుంఠధామాల అభివృద్ధిపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, ఎస్ఈ పి.ఆర్ చంద్రమౌళీశ్వరరావు, ఏ.పి.డి శిరీష, మిషన్ భగీరథ ఇ.ఇ పుష్పలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహ-బాద్ పార్లమెంట్ మళ్లీ మనమే గెలవాలి

- సన్నాహక సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో : మహబూబాబాద్ :** ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తేవాలంటే బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ పార్టీని తిరిగి గెలిపించాలని కార్యకర్తలను కోరారు. శనివారం భద్రాచలంలోని కేకే ఫంక్షన్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరైన సమావేశంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. శాసనసభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ నుంచి గొంతు విప్పే అవకాశం కల్పించిన భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎంపీ రవిచంద్ర ధన్యవాదాలు తెలిపారు. అలవి కాని, ఆచరణ సాధ్యం కాని 420 హామీలతో.. ప్రజలను మభ్య పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు గారు ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ లను సమర్ధవంతంగా నిర్వహించబట్టే రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా, సుఖంగా ఉన్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల మేలు కోరి సంక్షేమ పథకాలతో.. రాష్ట్రంలో మెరుగైన పాలన అందించింది ఉద్యమ నేత కేసీఆర్ అనే విషయం మరువరాదని కోరారు. తిరిగి కేసీఆర్ రుణం తీర్చుకునే అవకాశం పార్లమెంట్ ఎన్నికల రూపంలో మళ్లీ వచ్చిందని రవిచంద్ర గుర్తు చేశారు. గడిచిన పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు.. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై పార్లమెంట్ లో మాట్లాడలేదు.. కేంద్రం తో కొట్లాడి నిధులు తెచ్చింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ మాలోత్ కవిత, భద్రాద్రి జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియా, తాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, దిండిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ శాఖ ఉద్యోగులను నా కుటుంబ సభ్యులుగా చూస్తాను: మంత్రి పొంగులేటి



- ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరిస్తానని హామీ
- ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ ఇండ్లు

**తరంగాలు/ ఖమ్మం జిల్లా బ్యూరో :** హైదరాబాద్ : మినిస్టర్స్ క్వార్టర్స్ లో రెవెన్యూ మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ %ఉ%వర్క్ ఇన్స్పెక్టర్ అసోసియేషన్ ముద్రించిన డైరీ %ఉ% క్యాలండర్ ను శనివారం రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు .ఈ సందర్భముగా మంత్రి వర్యులు మాట్లాడుతూ హౌసింగ్ ఉద్యోగుల సంక్షేమం,సమస్యల పరిష్కారం భాధ్యత నాది అని అన్నారు గత ప్రభుత్వం హౌసింగ్ ను ,ఉద్యోగులను ఛిద్రం చేసి ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేసింది,మా ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులను సొంత కుటుంబ సభ్యులు మాదిరిగా కాపాడు కుంటాను మీరు ఆందోళన చెంద వద్దు అని అంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మేలు జరగాలని ఆకాంక్షించారు.ఇంకా ఈ సమావేశం లో హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య,సంఘం అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొగ్గుల వెంకట రామిరెడ్డి, కార్య దర్శి రఘువీర్ ప్రసాద్ గుప్తా,జనరల్ మేనేజర్లు చైతన్య, బలరాం, జెఆర్ ఎస్ కుమార్,ఆంజనేయులు,జగన్, అథార్,భాస్కర్ రెడ్డి, దుర్గా ప్రసాద్,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మెపా మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం




**తరంగాలు/కేసముద్రం/:** నేడు ఆదివారం ఉదయం 10.గం.లకు,కేసముద్రం పట్టంలోని మార్కెట్ రోడ్,డీసీసీ బ్యాంకు దగ్గర లో ఎం ఈ పి ఏ మెపా( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం ఉంటుదని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుండి శ్రీనివాస్,దుండి అశోక్ ముదిరాజ్ లు తెలిపారు.ఈ కార్యక్రమ నిర్వహణ డివిజన్ అద్యక్షులు మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ మండలాల కమిటీ లు వేయడం జరుగుతుందని జిల్లా బాధ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్,రాష్ట్ర కమిటీ సభ్యులు నమస్తే ముదిరాజ్ పత్రిక సంపాదకులు కసుపు వెంకట రమణ ముదిరాజ్ రాష్ట్ర నాయకులుచిరుత వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులు గా పాల్గొంటారని జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా,మండల బాధ్యుల తో పాటు ముదిరాజ్ బాంధవులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- మీలో ఒకడిగా ఉంటున్నా ఆశీర్వదించండిసమైక్యంగా ముందుకు సాగుదాం
- కేసీఆర్ గొప్ప నాయకుడుఆయనకు అండగా ఉండి, ప్రజల్లోకి వెళదాం
- బీఆర్ఎస్ పైనే ప్రజలకు నమ్మకం ఎక్కువ
- బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు



**తరంగాలు-ఖమ్మం జిల్లా బ్యూరో**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కసి కట్టుగా ముందుకు సాగి, కేసీఆర్ కు అండగా ఉందామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలో జరిగిన పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజనరెడ్డి, వనమా వెంకటేశ్వరరావు తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి ప్రజలకు అర్ధమైందని, రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీని తప్పకుండా ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని అన్నారు. ప్రజలకు అండగా ఉండి, అంతా సమైక్యంగా పట్టుదలతో ముందుకు సాగుదామని అన్నారు. గత ఎన్నికల్లో తనను బ్రహ్మండ మైన మెజార్టీతో గెపించి, ఆశీర్వదించారని, గత 25 ఏళ్లుగా మీలో ఒకడిగా అండగా ఉంటూ ప్రజా సేవలో ఉన్న తనను మంచి మెజార్టీ తో ఆశీర్వదించాలని అన్నారు.ప్రాణాలు ఒడ్డి తెలంగాణా సాధించిన కేసీఆర్ గొప్ప ప్రజా నాయకుడని, 19 ఏళ్లలో అనూహ్యమైన రీతిలో దేశంలోనే నెంబర్ వన్ గా అన్ని విషయాల్లో తెలంగాణా ను అభివృద్ధి చేసిన ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అటువంటి నాయకుడు తెలంగాణా కు కావాలన్నారు. తెలంగాణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తుంటే కేసీఆర్ అదేశాలతో అడ్డుకున్నామని, పార్టీ ఎంపీలమంతా కలిసి కేంద్ర మంత్రిని కలసి , తెలంగాణా కు జరిగే నష్టాన్ని, కష్టాన్ని వివరించామని చెప్పారు. తెలంగాణా ప్రజల జల హక్కులకు నష్టం కలిగించవద్దని, నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగిస్తుంటే మీరేమో వద్దని అంటున్నారేమిటని కేంద్ర మంత్రి ప్రశ్నించారని నామ తెలిపారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడే సత్తా ఒక్క బీఆర్ఎస్ పార్టీ కే ఉందని అన్నారు. బీఆర్ ఎస్ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణా కు రక్ష అని నామ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ నామను, నిరంజన్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు.ఇంకా ఈ కార్యక్రమంలోమాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , వనమా వెంకటేశ్వర్ రావు, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ ,పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, ఎడవల్లి కృష్ణ, కోనేరు చిన్ని (సత్యనారాయణ), మండే హనుమంతరావు , కిలారు నాగేశ్వరావు, ఎంపీపీ బాదావత్ శాంతి , ఎంపీపీ బాదావత్ సోనా , శ్రీమతి మడిమ సరస్వతి, దామోదర్, అన్వర్ , ఎండి ఉమర్ , రెడ్డం తులసిరెడ్డి, పూసల విశ్వనాథ్, శ్రీరామ్మూర్తి, రాజు గౌడ్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ నియామకపత్రం నవ్యకు అందజేత

**వరంగల్ జిల్లా డిఎంహెచ్ఓ వెంకటరమణ**

**తరంగాలు-సంగెం**



మండల కేంద్రంలోని ఒక పేద కుటుంబం తల్లిదండ్రులు గూడెల్లి సుజాత సుధాకర్, తల్లి సుజాత టైలరింగ్ తండ్రి సుధాకర్ చిన్న కిరణా షాప్,వీరికి ఇద్దరు ఆడపిల్లలు,వీరిని ఎంతో కష్టపడి చదివించినందుకు చిన్నమ్మాయి నవ్య స్టాఫ్ నర్స్ ఎంపికయిం. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు, అభినంంచారు.

అబ్బాయిలతో పాటు అమ్మాయిలకు సమానంగా చదువనిద్దాం, ఎదగనిద్దాం, ఆర్థికంగా తన కాళ్ళ మీద తాను నిలబడితే, ప్రతి అమ్మాయి కుటుంబ, సమాజం బాధ్యత తీసుకుంటుందని నిరూపించిం. స్టాఫ్ నర్స్ నియామకపత్రం నవ్యకు అందిస్తూ ఆశీర్వదిస్తున్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా డిఎంహెచ్ఓ వెంకటరమణ, జిల్లా కేటాయించిన నియామక పత్రాలు అందజేసి, వారితో ఉద్యోగ ప్రతిజ్ఞ చేయించారు. వరంగల్ జిల్లా డిఎంహెచ్ఓ తెలిపారు. ఈ మేరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఆధ్వర్యంలో నియామక పత్రాలు అంంచినట్లు వివరించారు. నియమక పత్రాలు పొంన వారు వైద్య, ఆరోగ్యశాఖ కేటాయించిన వీధుల్లో చేరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంంచాలని సూచించారు ఎంపికైన నర్సులు ఆయన అభినందించారు.

# జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

- **మొదటి బహుమతి 50,000/- రూపాయలు**
- **రన్నర్‌కు 25,000/- రూపాయల**

**పారితోషికం బహుకరణ**

**తరంగాలు-పరకాల**61,62,63

పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి కట్కూరి స్రవంతి రెడ్డి నాగారం గ్రామ సర్పంచ్ దంపతుల కుమారుడు యశ్వంత్ సాయి రెడ్డి వైఎస్ఆర్ పుట్టినరోజు సందర్భంగా తేదీ 04-01-2024 రోజున గౌరవ రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా క్రికెట్ టోర్నమెంట్




ప్రారంభం జరిగింది. నెల రోజులపాటు సుమారు 50 టీములు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నాయి. ఫైనల్లో టాస్ ఏసి ప్రారంభించిన పరకాల సి ఐ వెంకటరత్నం, హనుమకొండ ఏ ఎన్ ఎక్స్ ఎల్ స్టోన్స్ టీమ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని 14ఓవర్లో 6వికెట్లనష్టానికి 122 పరుగులు చేయగా, అనంతరం పవర్ స్టార్ పరకాల టీమ్ బ్యాటింగ్ చేయగా 14వ ఓవర్లో 7వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేసిన పవర్ స్టార్ టీం రెండో స్థానంలోనిలిచి టోర్నమెంట్ కప్ మరియు 25,000/- రెండవ బహుమతి పొందిన పరకాల టీం, హనంకొండ ఏ ఎన్ ఎక్స్ ఎల్ స్టోన్స్ టీం మొదటి బహుమతి టోర్నమెంట్ కప్ మరియు 50,000/- రూపాయల చెక్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఎస్ఐ శివకృష్ణ బుర్ర దేవేందర్ గౌడ్, నడికుడ మండల పార్టీ అధ్యక్షుడు పంచగిరి జయమ్మ కౌన్సిలర్, పర్నెం మల్లారెడ్డి ఎంపీటీసీ రాయపర్తి, దాసరి బిక్షపతి డిసిసి చేనేత సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ మార్కా కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్





వెంకటాపురం మాజీ సర్పంచ్ దుగ్యాల రాజేశ్వరరావు, ఇనగాల రమేష్, మంద నాగరాజు కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, ఎలమంచ కృష్ణ రెడ్డి, మాచబోయిన రాజు, బొజ్జం నరేష్, బొమ్మకంటి చంద్రమౌళి, పుట్ట రాజు, దొమ్మటి డి కృష్ణ కాంత్, బొచ్చు మోహన్ బండారి నరేష్, మేనేజ్మెంట్ నిర్వాహకులు మంద మనోజ్, కన్నం ప్రశాంత్, పసుల సిద్దు ప్రశాంతంగా టోర్నమెంట్ నడిపించేందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కట్కూరి స్రవంతి-దేవేందర్ రెడ్డి.

# బరువు ఎక్కిన గుండెలకు ఆయువు పోస్తున్న సమ్మె గౌడ్ ఫౌండేషన్ సేవలు

- **గందసిరి వెంకన్న అర్పనపల్లి మాజీ సర్పంచ్‌ప్రేగు క్యాన్సర్ తో మృతి చెందిన వెంకన్న**
- **కుటుంబానికి పరామర్శ**
- **క్వింటా బియ్యం అందజేసిన సమ్మిగౌడ్కల్మషం లేని నాయకులు సమ్మిగౌడ్ అని**
- **అభివర్ణించిన కేజికేఎస్ మండల అధ్యక్షులు బబ్బూరి ఉప్పలయ్య**

**తరంగాలు-కేసముద్రం**

బరువెక్కిన గుండెలతో బాధపడుతున్నటువంటి పేద



ప్రజలను తన కుటుంబ సభ్యుల బాధలుగా భావిస్తూ కేసముద్రం మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలువేరు సమ్మయ్య గౌడ్ సేవలందిస్తున్నారని అర్పణ పల్లి మాజీ సర్పంచ్ గంధసరి వెంకన్న అన్నారు .ఇటీవల ప్రేగు క్యాన్సర్ తో మరణించిన పసునూరి చిన్న వెంకన్న కుటుంబాన్ని గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని ,నెలకు సరిపడా సామాను అందజేశారు. వెంకన్నకు భార్య యాకమ్మ ,కుమారుడు పవన్, కూతురు వెన్నెల ఉండగా వారు డిగ్రీ ,ఇంటర్ చదువుతున్నారు. వారి విద్యాభ్యాసానికి ఎటువంటి అవసరం ఉన్నా గాని సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని సమ్మిగౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉప్పలయ్య మాట్లాడుతూ ఈ రోజుల్లో ఎవరి కుటుంబాన్ని వారే మోయటానికి భారంగా భావించే సమయంలో కల్మషం లేకుండా బాధలు ఉన్నవాళ్లంతా నావాళ్లే అంటూ, ప్రతి ఒక్కరికి తన సహాయాన్ని అందిస్తున్న చిలువేరు సమ్మె గౌడ్ ను అభినంంచారు .హాజరైన అర్పణ పెల్లి గ్రామ ప్రజలు మరియు వెంకన్న కుటుంబ సభ్యులు సమ్మన్న చేసే సేవలను మేము ఎల్లప్పుడూ గుర్తించుకుంటామని అదేవిధంగా తనని గుండెల్లో పెట్టి కాపాడుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బబ్బూరి ఉప్పలయ్య,కామగోని సారయ్య. గంధసిరి వెంకన్న, గంగారపు వెంకన్న,మోడెం రాజు, గంధసిరి విజేందర్, కామగోని సాంబయ్య,గంధం సంతోష్, బబ్బూరు సతీష్, బబ్బూరి సందీప్, గంధసిరి సంతోష్. గంధసిరి వెంకటాద్రి,గంధం వెంకటాద్రి, చింతనూరు వెంకన్న,గంధం శ్రీను, గంధసిరి యాకాంబరం, గంధం



రమేష్,గంధసిరి యాకన్న, గంగారపు విజేందర్,గంధం శ్రీనివాస్,మోడం వెంకటాద్రి, బబ్బురు వెంకన్న. చింతనూరు వెంకన్న, మారగొని యాకాంబరం, బబ్బూరి శ్రీనివాస్,గంగపురపు నరేష్,గంధం వెంకన్న,నల్లమాసాల రాములు,రావుల అల్లూరు,గంధం సతీష్, వేలుకొండ మధు,బత్తుల నరేష్, గుండాల శివాజీ ,బిర్రు సుదర్శన్, వేల్పుకుండ కరుణ, పందుల మహేష్, పందుల నరేష్, ముత్యాల యాకయ్య, గుండాల ఉపేందర్ ,గుండాల కృష్ణ, మంద భద్రయ్య ,పందుల వెంకన్న, వేల్పుగొండ సురేష్ వడ్డీ యాకయ్య పత్యం తిరుపతి, సింగని మహేష్, సింగని వెంకటేష్, బుడగబోయిన అశోక్,శానబోయిన శ్రీనాథ్,యాట సురేష్,అమ్మ రాజు శ్రీను.,సింగని రాము,ముదురు కట్టయ్య,దూడ కొమార్,ముదురు కుమార్,గోవిందు, వీరస్వామి, వేల్పుగొండ దయాకర్, వేల్పుకుండ అశోక్,అఖిల్, నవీన్, అయూబ్ ,సిద్దు, చాంద్ లు పాల్గొన్నారు.

# పాలకులం కాదు...మీ సేవకులంసమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక



**•మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**తరంగాలు-ఇనుగుర్తి**

బి ఆర్ ఎస్ నియంత పాలనకు విసిగి వేసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని, ప్రజల ఆకాంక్ష మేరకు తాము పాలకులుగా వ్యవహరించకుండా సేవకులుగా పనిచేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంలో భాగంగా ఇప్పటికే రెండు పథకాలను అమలు చేశామని, త్వరలో మరో రెండు పథకాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరించామని, అలాగే మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈనెల 6న ఇనుగుర్తి మండలం కోమటిపల్లి, చిన్ననాగారం గ్రామాల్లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని అధికారులతో కసి నిర్వహిస్తామని చెప్పారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఇనుగుర్తి మండలం కోమటిప్ల గ్రామంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శనివారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికలకు ముందు ప్రచార కార్యక్రమానికి ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టగా ఎమ్మెల్యేగా గెచిన తర్వాత తన మొక్కు తీర్చుకున్నారు. అర్చకులు శ్రీనివాసచార్యులు, వాగ్విజయ బట్టర్ ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పకి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు



గ్రామస్తులు ఎమ్మెల్యేను దృశ్యాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్రెడ్డి, పీసీసీ సభ్యుడు దసురు నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రావుల మల్లేశం, బండారు దయాకర్, మాజీ సర్పంచులు బాలు నాయక్, నీలం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం

- వరంగల్ మహానగర సర్వతోముఖాభివృద్దే ధ్యేయంరాష్ట్ర

**అటవి,దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**తరంగాలు-హన్మకొండ జిల్లా ప్రతినిధి**



నగరంలో జిడబ్ల్యూ ఎంసీ, కుడా,ఇరిగేషన్,రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన,కొనసాగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై వరంగల్ పశ్చిమ,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కె ఆర్ నాగరాజు లతో కలసి జిల్లా కలెక్టర్లు,అధికారులతోసమీక్షించిన మంత్రి....వరంగల్ మహానగర సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తామని రాష్ట్ర అటవీ దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు.శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ నగరంలోవరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు లతో కలసిజిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా నగర సమగ్ర అభివృద్ధికి, ముంపు నివారణకు పలు పథకాల క్రింద చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారిగా కులంకుషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కి రూ.10 కోట్లు కేటాయించిందని, సంబంధించిన నియోజకవర్గాల శాసనసభ్యుల సమన్వయంతో అవసరమైన అత్యవసర పనులు చేపట్టడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.జిడబ్ల్యు ఎం సి ద్వారా సాధారణ నిధులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ స్మార్ట్ సిటీ మిషన్ కింద 15వ ఫైనాన్స్ తదితర పథకాల కింద నియోజకవర్గాల వారిగా చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. కొనసాగుతున్న పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఇంకను పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా చాలు అన్నారు.ఆయా అభివృద్ధి పనులను సంబంధిత నియోజకవర్గాల శాసనసభ్యుల సమన్వయంతో చేపట్టాలని సందర్భంగా మంత్రి కోరారు. స్మార్ట్ సిటీ కింద భద్రకాళి ఇబ్బం అభివృద్ధి పనులు వడ్డేపల్లి అభివృద్ధి పనులను, నియోజకవర్గానికి ఒకటి చెప్పున 4 స్టేడియాల ఏర్పాటు, రంగ సముద్రం బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై మంత్రి సమీక్షిస్తూ వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ఖమ్మం రోడ్డు నుండి ఆరేపల్లి వరకు 13 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని దీనికి సంబంధించిన భూ సేకరణ త్వరితంగా చేపట్టి ఐ ఆర్ ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ.75 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు టెండర్ పూర్తయినందున,అదేవిధంగా భద్రకాళి మాడా విధుల పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున పనులను ప్రారంభించాలని తెలిపారు. కాళోజి కళాక్షేత్రం పనులు దాదాపు 80% పూర్తయినాయని మిగిలిన ఫినిషింగ్ వర్క్ పూర్తి చేయాలన్నారు.వచ్చే వేసవి దృష్ట్యా గ్రేటర్ వరంగల్ లో నీటి ఎద్దడి నివారణ కొరకు ముందస్తు పటిష్ట ప్రణాళికలు రచించాలన్నారు.అమృత్ పథకం కింద స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న నేపథ్యంలో నగరంలోని 66 డివిజన్లోని అన్ని ఆవాసాలకు చివరి ఇంటివరకు అందాలని అన్నారు.నగరంలోని విలీన గ్రామాలతో పాటు ఖిలా వరంగల్లోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందని మంత్రి దృష్టికి తీసుకురాగా అధికారులు ఆయా ట్యాంకులకు నీరు చేరి అన్ని ఆవాసాలకు మంచినీరు సరఫరా ఆయ్యేలా గట్టి పర్యవేక్షణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలో వరంగల్ మహానగరం ముంపు నివారణ నిమిత్తం చేపడుతున్న, చేపట్టాల్సిన,అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు.టి యు ఎఫ్ ఐ డి సి కింద రూ .250 కోట్ల తో నగరంలోని ప్రధాన నాలాలకు రిటైనింగ్ వాల్ ఏర్పాటు, నాలాల విస్తరణ తదితర పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు.సమ్మయ్య నగర్ నుండి రెసిడెన్సి స్కూల్ వరకు రూ .12 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నాలా పనులు పురోగతిలో ఉన్నాయని,రూ. 22 కోట్ల అంచనా వ్యయంతో ప్రెసిడెన్సి స్కూల్ నుండి నయీమ్ నగర్ వరకు నిర్మించనున్న బ్రిడ్జి పనులు పురోగతిలో ఉన్నాయని,రూ.58 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నయీమ్ నగర్ నుండి బొక్కల గడ్డ అక్కడి నుండి కాకతీయ కెనాల్ వరకు కొనసాగుతున్న నాల పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ముంపు నుండి నగరాన్ని శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా నగరంలోని 36 కిలోమీటర్ల మేర ఉన్న నాళాలకు డి జి పి ఎస్ సర్వే చేయించాలని అదేవిధంగా రెవెన్యూ ఇరిగేషన్,బల్దియా అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. మహానగరంలోని కుంటలు చెరువులకు ఆక్రమణలకు గురి కాకుండా ఎఫ్ టి ఎల్ నిర్ణయించుటకు లైడాల్ సర్వే చేయించాలన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ గతం మాదిరిగా వచ్చే వర్షాకాలంలో ముంపునకు గురి కాకుండా ముందస్తు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు విలీన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అధికంగా సిబ్బంది పెంచి పటిష్ట పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని,పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి అందడం లేదని నిరందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరద నివారణ చర్యల్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలని,కాళోజి



కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తి చేయాలని, భద్రకాళి మాడ విధుల వెంటనే ప్రారంభించాలని నియోజకవర్గంలో పారిశుద్యం సక్రమంగా జరగాలన్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో మంత్రి మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సు లో భాగం గా స్విట్జర్లాండ్ లోని దావోస్ కు వెళ్లి రాష్ట్రానికి 44వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని, వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో ఎం ఎల్ ఏ లు అధికారుల సహకారం తో అభివృద్ధి చేస్తామని, టూరిజం డెవలప్మెంట్ నగరంగా రాబోయే రోజుల్లో ఒక సర్యూట్ నగరం గా తీర్చిదిద్దుతామని, అన్ని ప్రాంతాలకు టూరిజాన్ని విస్తరిస్తామని, 4 నియోజక వర్గాల్లో పరిధి ప్రాంతం లో స్టేడియం నిర్మాణం చేస్తాం,వరంగల్ లో బస్ స్టాండ్ నిర్మాణం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజలకు,విద్యార్థిని విద్యార్థులకు అవసరమయ్యే పనులు చేపట్టడానికి ఈ సమావేశం లో నిర్ణయాలు తీసుకున్నామని ఎం ఎల్ ఏ లు సూచించిన ప్రజలకు అవసరమైన పనులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ లకు ఆదేశించారు. నగరం లో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం పై దృష్టి సారిస్తు ప్రదానం గా స్లం ఏరియాల్లో ఉన్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన డ్రైన్స్, విధి దీపాలు, అంతర్గత రోడ్లు,ఫ్లడ్ లైట్స్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అమర వీరుల కుటుంబాలను గుర్తించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,వారికి ఇళ్ళ స్థలాలు అందజేయడానికి స్థలాలను గుర్తించాలని తెలియజేయడం జరిగిందని, ముఖ్యమంత్రి వారికి ఇళ్ళ స్థలాలు అందజేయడానికి సుముఖం గా ఉన్నారని,6 గ్యారెంటీ ల హామీ లను అమలుచేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్ళే క్రమం లో స్థానిక అధికారులకు తగు సూచనలు చేయడం జరిగిందని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల సంబంధ సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని, కార్యక్రమాలను ఫౌండేషన్ చేయించి ముఖ్యమంత్రి తో ఇక్కడే ప్రారంభోత్సవాలు చేయించడానికి కృషి చేస్తామని, ఇటీవల ఇంద్రవెల్లి లో ఏవిధంగా ఒకే చోట ప్రారంభోత్సవాలు చేశామో అదే తీరుగా వరంగాల్లో చేసేలా చూస్తామని మంత్రి తెలిపారు. ఇట్టి సమావేశం లో హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్,ప్రావీణ్య,జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా,అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖడే,రాధిక గుప్తాలతో పాటు బల్దియా ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర,కృష్ణ రావు, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న, హన్మకొండ,వరంగల్ ఆర్డీవోలు రమేష్,వాసు చంద్ర,ఇరిగేషన్ ఎస్ ఈ సత్యనారాయణ,సంబంధిత శాఖల అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

---

## కాజీపేట ప్రభుత్వ పాఠశాల,ఆట స్థలంను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని జి డబ్ల్యు ఎం సి కమిషనర్ కు ఫిర్యాదు

**తరంగాలు-హన్మకొండ జిల్లా ప్రతినిధి**

కాజీపేట స్మశాన వాటికకు సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పెద్దబడి), ప్రభుత్వ బీసీ హాస్టల్,పాఠశాల ప్లే గ్రౌండ్ కు చెందిన భూమి లో మునిసిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు పిల్లర్లు, ప్రహరీ నిర్మాణాలు చేస్తున్న వారిపై తగు చర్యల తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్ ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.కాజీపేట 63వ డివిజన్ స్మశాన వాటికకు సమీపం లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల (పెద్దబడి) బీసీ హాస్టల్, స్కూల్ ప్లే గ్రౌండ్ కు చెంన భూమిలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా గత ప రోజులుగా ప్రహరీ గోడ నిర్మాణం,పిల్లర్లు అక్రమ కట్టడాలు చేస్తున్నారని,గత 50 సంవత్సరాలకు పూర్వం నుండి ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు (పెద్దబడి) మరియు స్కూల్ ప్లే గ్రౌండ్ కు చెందినటువంటి భూమిలో కొందరు వ్యక్తులు భూమిని ఆక్రమించుటకు తప్పుడు పత్రాలను సృష్టించి,తప్పుడు ఇంటి నంబర్లతో తప్పుడు రిజిస్ట్రేషన్ లను చేసుకొని, అక్రమ నిర్మాణాలు,



పిల్లర్లు మరియు ప్రహరీలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పాఠశాల భూమిని స్కూల్ ప్లే గ్రౌండ్ కు చెందిన భూమిని అన్యాక్రాంతం అవుతున్నదని,గతంలో కూడా ఈ ప్రభుత్వ పాఠశాలకు, స్కూల్ ప్లే గ్రౌండ్ కు చెంన భూమిలో కొందరు అక్రమ వెంచర్లు చేసి ప్లాట్లుగా విక్రయాలు చేసినారని, అదే రీతిలో ప్రభుత్వ పాఠశాల (పెద్దబడి), బీసీ హాస్టల్ కు చెందిన భూమిని ఆక్రమించుకొనుటకు ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా పిల్లర్లతో కూడిన ప్రహరీ లను గత ప రోజులుగా నిర్మిస్తున్నారని,వెంటనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పెద్దబడి),స్కూల్ ప్లే గ్రౌండ్,బీసీ హాస్టల్ కు చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని పిల్లర్లు, ప్రహరీలను కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని వెంటనే తొలగించి ప్రభుత్వ నిబంధనలను కాపాడాలని, ప్రభుత్వ పాఠశాల (పెద్దబడి) భూమిని,స్కూల్ ప్లే గ్రౌండ్ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కమిషనర్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కుడా వైస్ చైర్మన్, జిల్లా రెవెన్యూ అధికారులు తప్పుడు పత్రాలపై,తప్పుడు ఇంటి నంబర్లపై,తప్పుడు రిజిస్ట్రేషన్ లపై,సమగ్ర విజిలెన్స్,టాస్క్ ఫోర్స్ దర్యాప్తు చేసి చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని రానున్న తరాలకు స్కూల్,హాస్టల్ భూమిని కాపాడగలరని వారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ హెచ్ ఎం నాయకులు

**తరంగాలు-హన్మకొండ ప్రతినిధి**

హైదరాబాదులో కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యల మీద దేశవ్యాప్త సమ్మెలో భాగంగా 16 ఫిబ్రవరి 2024 సమ్మెలో వెళ్తున్నామని చెప్పడం జరిగింది హైదరాబాదులో కమిషనర్ కు కలిసి బొకే ఇచ్చిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఉద్యోగులందరికీ రెండు నెలల వేతనాల గురించి అడుగగా ఈ నెల15 లోపు వస్తాయని కమిషనర్ వివరంగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ నరసింహ,వసుంధర,అనిత,శ్రీలత,రాజు,ప్రదీప్ కుమార్,శ్రీనివాస్,నాగార్జున,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సుందరయ్య నగర్ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తరంగాలు-హనుమకొండ జిల్లా ప్రతినిధి**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 5 వ డివిజన్ సుందరయ్య నగర్ నుండి స్థానిక కార్పోరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ప్రజాభవన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక విధానాలకు విసుగు చెంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అందరు కసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెపించుకొని, రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చేసుకోవాలి అని, పార్టీ శ్రేణులను కోరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో



సిరబోయిన సారంగపాణి, శ్రియబోయిన కోమల,గోపాల్ రావు,హేమలత తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కొ-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి,స్థానిక నాయకులు ఓబీసీ డిపార్ట్మెంట్ పశ్చిమ వైస్ చైర్మన్ సిరబోయిన సతీశ్,మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్



డెస్క్ : ఆర్సీబీలో గతంలో రన్ మిషీన్‌తో కలిసి ఆడిన దక్షిణాఫ్రికా మాజీ సారథి ఏబి డివిలియర్స్.. విరాట్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పాడు. కోహ్లీ – అనుష్క దంపతులు రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్నారని చెప్పాడు. యూట్యూబ్ లైవ్‌లో మిస్టర్ 360 ఈ విషయాన్ని స్పష్టం చేశాడు. శనివారం యూట్యూబ్ లైవ్‌లో పాల్గొన్న ఏబీడీ.. గర్భవతిగా ఉన్న అనుష్క శర్మతో సమయాన్ని గడిపేందుకే ఇంగ్లండ్‌తో రెండు టెస్టుల నుంచి కోహ్లీ విరామం తీసుకున్నట్టు వెల్లడించాడు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి రెండు టెస్టులకు దూరమైన విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాల వల్ల తప్పుకున్నాడని బీసీసీఐ తెలిపిన విషయం తెలిసిందే. కోహ్లీ విషయంలో అభిమానులు, మీడియా గోప్యత పాటించాలని బీసీసీఐ కోరింది. అయితే కోహ్లీ తల్లికి ఆరోగ్యం బాగేలేదని, అతడు రాబోయే మూడు టెస్టులకూ అందుబాటులో ఉండడని వార్తలు వినిపిస్తున్న వేళ డివిలియర్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. యూట్యూబ్ లైవ్‌లో డివిలియర్స్‌ను కోహ్లీ ఫ్యాన్స్.. 'హాయ్ సార్, మీరు ఇటీవలి కాలంలో విరాట్‌తో ఏమైనా మాట్లాడారా..? అతడు బాగానే ఉన్నాడా..? కోహ్లీ ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు ఆడతాడా..? టీమిండియాకు అతడి అవసరం ఎంతైనా ఉంది..' అని అడిగాడు. ఈ ప్రశ్నకు బదులిస్తూ.. 'కోహ్లీ బాగానే ఉన్నాడు. అతడు తన ఫ్యామిలీతో గడుపుతున్నాడు. అందుకే అతడు ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు దూరమయ్యాడు. అవును, కోహ్లీ రెండోసారి తండ్రి కాబోతున్నాడు. కోహ్లీకి కుటుంబం అంటే చాలా ముఖ్యం. అందుకే అతడు ఈ సమయంలో తన భార్యతో గడుపుతున్నాడు. అంతకుమించి నేను ఏమీ చెప్పలేను..' అంటూ ఖాయం చేశాడు. డివిలియర్స్ తాజా వ్యాఖ్యల నేపథ్యంలో కోహ్లీ మూడో టెస్టులో కూడా ఆడేది అనుమానమేనని అతడి అభిమానులు చెప్పుకుంటున్నారు.




# డీఎంకే - కాంగ్రెస్ కూటమి వ్యూహాత్మక అడుగులు



- **విజయ్ పార్టీకి చెక్ పెట్టేందుకు డీఎంకే సరికొత్త వ్యూహం**
- **రెండు సీట్లు డిమాండ్ చేస్తున్న కమల్ హాసన్**

**తమిళనాడు :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ప్రభావం తమిళ రాజకీయాలపై ఏ మేరకు ఉంటుందోనని అన్ని ప్రధాన పార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయి. తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యంగా అధికార డీఎంకే – కాంగ్రెస్ కూటమి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. బలమైన కూటమితో అన్నాడీఎంకే, బీజేపీలను చిత్తుచేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పుడు విజయ్ పార్టీ కూడా బరిలో నిలుస్తుండటంతో డీఎంకే సరికొత్త వ్యూహాలతో ముందుకు వెళ్తోంది. ఇందులో భాగంగా కమల్ హాసన్‌కు చెందిన మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) కూడా డీఎంకే కూటమిలో చేర్చుకునే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇండియా కూటమిలో చేరేందుకు కమల్ హాసన్ రెండు సీట్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. తమ కూటమిలో కమల్ హాసన్ చేరికతో విజయ్ పార్టీ జోరుకు అడ్డుకట్ట వేయొచ్చని డీఎంకే నేతలు భావిస్తున్నారు.

2018లో రాజకీయ పార్టీని స్థాపించిన దిగ్గజ నటుడు కమల్ హాసన్.. 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. మూడో కూటమి తరపున సీఎం అభ్యర్థిగా ప్రకటించుకుని.. కోయంబత్తూరు సౌత్ అసెంబ్లీ నుంచి పోటీ చేసిన కమల్ హాసన్‌తో పాటు ఆ పార్టీ అభ్యర్థులందరూ పరాజయం పొందారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయ్ ప్రాభవాన్ని ఎదుర్కొనేందుకు కమల్ హాసన్ చేరిక కలిసొస్తుందని డీఎంకే నేతలు భావిస్తున్నారు. అందుకే ఎంఎన్ఎంను కూడా డీఎంకే కూటమిలోకి తీసుకొస్తోందన్న ప్రచారం జరుగుతోంది. డీఎంకే – కాంగ్రెస్ కూటమిలో చేరేందుకు కమల్ హాసన్ అంగీకరించారని తెలుస్తోంది. చెన్నై, కోయంబత్తూరులో ఫిబ్రవరి 3, 4 తేదీల్లో జరిగే పార్టీ కీలక సమావేశాల తర్వాత దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. దక్షిణ చెన్నై, కోయంబత్తూరు లోక్‌సభ నియోజకవర్గాల నుంచి ఎంఎన్ఎం పోటీచేసే అవకాశమున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు డీఎంకే, అన్నాడీఎంకేలు చిన్నాచితక పార్టీలతో పొత్తు చర్చలు కొనసాగిస్తున్నాయి. సీట్ల సర్దుబాటుకు సంబంధించి డీఎంకే – కాంగ్రెస్ పార్టీల మధ్య మొదటి విడత చర్చలు ఇప్పటికే ముగిశాయి. రెండో విడత చర్చలు ఆ పార్టీ నేతల మధ్య ఫిబ్రవరి 4, 5 తేదీల్లో చెన్నైలో జరిగే అవకాశముంది. అటు అన్నాడీఎంకే కూడా చిన్నా చితక పార్టీలతో పొత్తుకు సంబంధించిన చర్చలు జరుపుతోంది.

# కేంద్ర బడ్జెట్‌లో ఆ ఉద్యోగాల భర్తీ ఊసే లేదు

- **తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు అన్యాయం చేస్తున్నాయి**
- **పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై కాంగ్రెస్ పెదవి విప్పడం లేదు**
- **బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్**

**హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ అన్నారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగినా పెదవి విప్పడం లేదన్నారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో చట్టాలు ఉల్లంఘిస్తూ కాంగ్రెస్, బీజేపీలు అవిశ్వాస తీర్మానం పెడుతున్నాయని భరత్ కుమార్ ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయలేదన్నారు. అవాకులు చవాకులు పేలడం కాదని.. తెలంగాణ సమస్యలపై కేంద్రాన్ని కాంగ్రెస్ నిలదీయాలన్నారు. సీఎం, మంత్రులు కారుకూతలు బంద్ చేయాలన్నారు. కృష్ణా బోర్డుపై కాంగ్రెస్ కేంద్రం దగ్గర జీ హుజూర్ అని లొంగిపోయిందని ఎద్దేవా చేశారు. కేంద్రంతో కొట్లాడాలని..



తెలంగాణ ప్రయోజనాలు సాధించాలని కాంగ్రెస్‌ను తాము డిమాండ్ చేస్తున్నామని సోమ భరత్ కుమార్ అన్నారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గాయని వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె .వాసుదేవ రెడ్డి అన్నారు. రైల్వేల్లో తెలంగాణకు ఏపీతో కేటాయింపులు బాగా తగ్గాయన్నారు. కేంద్ర ఉద్యోగాలు 14 లక్షలు ఖాళీగా ఉన్నాయని.. వాటి భర్తీ ఊసే లేదన్నారు.

# వైసీపీ ఫ్యాను రెక్కలు విరిగిపోతున్నాయి

- **సీఎం జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది**
- **జగన్ రెడ్డి అర్జునుడు కాదు.. భస్మాసురుడు..**
- **టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి :** సీఎం జగన్ రెడ్డికు ఓటమి భయంతోనే అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాదరణతో వైసీపీ ఫ్యాను రెక్కలు విరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేక సునామీలో జగన్ రెడ్డి కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు. ఓటు అనే ఆయుధంతో జగన్ రెడ్డికి ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. దెందులూరు సభలో జగన్ రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలేనని విమర్శించారు. 57 నెలల్లో ఏపీని జగన్ సర్వనాశనం చేసి తమపై నిందలా? అని ప్రశ్నించారు. పన్నులు, ధరలు, ఛార్జీల పెంపుతో ప్రతి కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపిన పేదల ద్రోహి జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. అబద్ధాల పునాదుల మీద పాలన చేస్తున్న జగన్ రెడ్డి అర్జునుడు కాదు...భస్మాసురుడు అని ఆరోపించారు. యుద్ధానికి ముందే ఓటమి ఒప్పుకున్న



పిరికిపంద జగన్ రెడ్డి అని దెప్పిపొడిశారు. బాబాయ్(వివేకా)ను చంపి, తల్లి, చెల్లిని తరిమేసిన జగన్ రెడ్డి మహిళా పక్షపాతినా? అని నిలదీశారు. మూడు రాజధానుల పేరుతో ప్రజా రాజధాని అమరావతిని చంపేశాడని మండిపడ్డారు. ఏపీ జీవనాడి పోలవరాన్ని ప్రశ్నార్థకం చేశారని దుయ్యబట్టారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ
- రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు
- ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలి
- ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలి
- ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీల పాలన అంశంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన మంత్రి సీతక్క




**తరంగాలు ప్రతినిధి/ములుగు:** ప్రత్యేక అధికారుల పాలనలో మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ లు పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యత,హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను, యువతను, మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామాలలో మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే వచ్చే నష్టాలపై అవగాహన సైతం కల్పించాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని, పారిశుద్ధ కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు.మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో సైతం ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, వర్కింగ్ సైట్ లో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ప్రత్యేక



అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ విధి నిర్వహణ, విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మత్తు పనులు, నీటి సరఫరా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారు చేసి జల్ జీవన్ మీషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ప్రభుత్వం గురుకులాలు,పాఠశాలల్లో విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాం లు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానంపై ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంభందిత అధికారులతో మాట్లాడుతూ, ప్రత్యేక అధికారులుగా గ్రామాలలో బాధ్యతలు తీసుకున్న అధికారుల నివేదిక సమర్పించాలని మండల పంచాయతి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను గ్రామాలలో మహిళలు, యువత ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పకడ్బందీగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని, అవసరమైన చోట నీటి సరఫరా పనులు చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయితీ రాజ్ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని నాగ పద్మజ, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గేని కలిసిన డాక్టర్ రామకృష్ణ

- వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి తనకి అవకాశం కల్పించాలని వినతి...



**తరంగాలు ప్రతినిధి/హైదరాబద్:** ఢిల్లీలోని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ఎంపీ మల్లికార్జున కార్గే ని తన నివాసంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కలిసి వరంగల్ ఎంపి సీట్ కేటాయించాలని బయో డేటా సమర్పించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన అధ్యక్షులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా రామకృష్ణ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు దాదాపుగా 15 లక్షల 73000 మంది ఉన్నారని వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి తమకి అవకాశం కల్పిస్తే ప్రజల మద్దతుతో భారీ మెజార్టీతో గెలుపొందుతానాని చాలా సదుపాయాలు చాలా అభివృద్ధి కార్యక్రమాలు వరంగల్ కి కావాల్సి ఉంది అని చెప్పారు.అలాగే వరంగల్ కి ఎయిర్ పోర్ట్, కాజీపేట కి కోచ్ ఫ్యాక్టరీ మరియు సైనిక్ స్కూల్స్ ఏర్పాటు ఏర్పాటు దిశగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతానని,పేద, బడుగు, బలహీన వర్గాల కోసం దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తానన్నారు. తమకి వరంగల్ నుంచి అవకాశం కల్పించాలని మల్లికార్జున ఖర్గే దృష్టికి తీసుకెళ్లి కలిసి వినతి పత్రం అందజేశానని రామకృష్ణ అన్నారు.

## వరంగల్ పార్లమెంట్ స్థానంలో తనకి అవకాశం కల్పించాలని అప్లికేషన్ అందజేత

- గాంధీభవన్ లో ఇంచార్జ్ భాస్కర్ కు అప్లికేషన్ అందజేసిన వరంగల్ పార్లమెంట్ ఆస్పి రెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్:** గాంధీభవన్ లో ఇంచార్జ్ భాస్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు ప్రీతంతో కలిసి రామకృష్ణ అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. వరంగల్ పార్లమెంట్ స్థానంలో పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేయబోతున్నట్లుగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలకి హామీలు నెరవేరుతాయని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ఎంపీ ఆస్పిరంట్ లని కూడా ప్రజలు ఆహ్వానించాలని రామకృష్ణ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రుల ,ఎమ్మెల్యేల ఆశీస్సులతో తనకి వరంగల్ పార్లమెంట్ స్థానంలో అవకాశం కల్పిస్తే ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంట్ జనాభా 15 లక్షల 70 వేల పైచిలుకు ఉంటుందని వరంగల్ కి అభివృద్ధి పనుల దిశగా వరంగల్ కి ఎయిర్ పోర్ట్ తీసుకురావాలని అలాగే సైనిక్ స్కూల్ కాజీపేట కి కోచ్ ఫ్యాక్టరీ తీసుకురావాలని వరంగల్ లో ఏర్పాటు చేసే విధంగా కావలసిన అన్ని అభివృద్ధి పనులను నిర్వహిస్తానని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు.

## కుమ్మరుల అభివృద్ధికి కృషి చేస్తా

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు....






**తరంగాలు/వర్ధన్నపేట:** కుమ్మరుల అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కుమ్మరుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తుల అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని అన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో కులవృత్తులను తాను ప్రోత్సహిస్తానని కుమ్మరులు ఆత్మగౌరవంగా బ్రతికెలా వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి కృషి చేయడంతో పాటు వారికి నిరంతరం అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు బొడ్డుపెల్లి శ్రీకాంత్ ప్రజాపతి, వర్ధన్నపేట మండల సోషల్ మీడియా ప్రతినిధి అమర్రాజు శ్రావణ్ కుమార్ ప్రజాపతి, వర్ధన్నపేట మండల యూత్ సభ్యులు ఉప్పునూతల సతీష్ ప్రజాపతి, కందికొండ భరత్, తదితరులు ఉన్నారు.